సామాన్యుడి ఆయుధం


# తెలంగాణ ప్రభ

బుధవారం, జూన్ 05, 2024

డిజిటల్

- ప్రజల్లో విశ్వాసనీయత కోల్పోయిన గులాబీ పార్టీ
- మూడో స్థానానికే పరిమితం తెలంగాణ ఇంటి పార్టీ
- అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లోనూ పరాభవం
- బీజేపీ–8, కాంగ్రెస్–8, ఎంఐఎం –1 గెలుపు

## లోక్‌సభ ఎన్నికల్లో ఖాతా తెరవని బీఆర్ఎస్



# అయ్యో! బాలిబాలి

2 లో..







# అయ్యో! బొలిబొలి



2014లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి రాష్ట్రాన్ని ఏలిన కే.చంద్రశేఖర్‌రావు ఇంటి బాట పడుతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 పార్లమెంటరీ స్థానాల్లో భారత రాష్ట్ర సమితి ఒక్కటి కూడా గెలువలేదు. కనీసం ఆధిక్యం దరిదాపుల్లోకి కూడా బీఆర్‌ఎస్‌కు చెందిన నేతలు రాకపోవడం గమనార్హం. ప్రతి నియోజకవర్గంలో దాదాపు మూడో చోటికే పరిమితమైంది. ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్య పోటీ నెలకొంది. ఒక్కొక్కటి ఎనిమిది స్థానాలు గెలుచుకున్నాయి.. మిగిలిన సీటు, హైదరాబాద్, ఏఐఎంఐఎం కంచుకోట, ఇక్కడ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ గెలిపొందారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన గులాబీ పార్టీ తరువాత కూడా బలహీనంగా ఉండిపోయింది. ఈ క్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్, బీజేపీల్లోకి వలసలుగా వెళ్లారు. అయితే.. ఇరువర్గాలు వారికి ముక్తకంఠంతో స్వాగతం పలికారు. బీజేపీ జాబితాలో 10 మందికి పైగా పేర్లు బీఆర్‌ఎస్ మాజీ సభ్యులే. కాంగ్రెస్ కూడా కొత్తవారి పట్ల (ఆల్ ఇండియా మజ్లిస్-ఇ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్) ఉదారంగా వ్యవహరించింది. 2019లో కూడా, మిస్టర్ రావు పార్టీ 17 లోక్‌సభ స్థానాల్లో తొమ్మిది స్థానాల్లో ఆధిపత్యం చెలాయించింది. బీజేపీకి నలుగురు, కాంగ్రెస్‌కు ముగ్గురు, అసదుద్దీన్ ఒవైసీకి చెందిన ఏఐఎంఐఎంకు ఒకరు వెళ్లారు. రాష్ట్ర సమస్యల నుంచి నాయకుడి.. జాతీయ ఆకాంక్షల వైపు దృష్టి మళ్లినట్లుగా చూస్తే, ఇది ఓటర్లకు బాగా నచ్చలేదని పార్టీలో చాలా మంది చర్చించుకుంటున్నారు. ఢిల్లీ మద్యం కేసులో కేసీఆర్ కుమార్తె కవిత ప్రమేయం, కాళేశ్వరం ప్రాజెక్ట్, ఫోన్ ట్యాపింగ్, సహా పలు అవినీతి ఆరోపణలు, దీనికి కారణంగా మారయని చర్చ జరుగుతోంది.

— తెలంగాణ, హైదరాబాద్

## నన్ను ఓడించాలని కుట్ర చేస్తే..

# కేసీఆర్ అడ్రస్ గల్లంతైంది!

- కరీంనగర్ ప్రజలు దమ్మేందో చూపారు
- 6 గ్యారంటీలను అమలు చేయకుంటే కాంగ్రెస్ అంతు చూస్తాం
- కరీంనగర్ ప్రజలకు రుణపడి ఉంటా...
- కాంగ్రెస్ విష ప్రచారంతోనే దేశవ్యాప్తంగా బీజేపీ మెజారిటీ తగ్గింది
- ఎన్నికల ఫలితాల అనంతరం బండి సంజయ్ వ్యాఖ్యలు

**తెలంగాణ ప్రభ, (కరీంనగర్) :** ''బండి సంజయ్ గలీజోడు... ముస్లింలంతా ఏకమై ఆయనను ఓడించాలని కేసీఆర్ పిలుపునిచ్చిండు... ఏమైంది.. అందరూ ఏకమై నన్ను భారీ మెజారిటీతో గెలిపించారు. కేసీఆర్ అడ్రస్సే గల్లంతు చేశారు''అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ అన్నారు. తనను ఓడించేందుకు ఒక వర్గం ఓట్లను ఏకం చేయాలనుకున్న కేసీఆర్, కాంగ్రెస్ నేతలు ఎన్ని కుట్రలు చేసినా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి కరీంనగర్ ప్రజల దమ్ము చూపారని కొనియాడారు...కరీంనగర్ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ హవాతోనే తనకు ఇంతటి మెజారిటీ దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇకనైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేనిపక్షంలో ప్రజల



పక్షాన పోరాడి ఆ పార్టీ అంతు చూస్తామని హెచ్చరించారు. ఎన్నికల ఫలితాలు ముగిసిన అనంతరం బండి సంజయ్ ఎస్సారార్ కళాశాల వద్దకు వెళ్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి చేతుల మీదుగా గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు.. ఆయనేమన్నారంటే...

కరీంనగర్ ప్రజలందరికీ హృదయ పూర్వకంగా ధన్యవాదాలు. తొలిసారి నన్ను 89 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలిపిస్తే... ఈసారి అంతకంటే అత్యధిక భారీ మెజారిటీ ఇచ్చి నాపై నమ్మకం ఉంచి మరోసా మీకు సేవ చేసే భాగ్యం కల్పించినందుకు మీ అందరికీ శిరస్సు వంచి ధన్యవాదాలు తెలుపుతున్నా. ఇది ప్రజా విజయం... ఈ విజయం బీజేపీ కార్యకర్తలకే అంకితం. మోదీగారి అద్భుతమైన పాలనను గుర్తించి ప్రజలు కట్టబెట్టిన విజయమిది. కరీంనగర్ సహా తెలంగాణ అభివృద్ధి చెందాలంటే మోదీ మరోసారి ప్రధాని కావాలనే లక్ష్యంతో నాకు భారీ మెజారిటీ అందించారు.

తెలంగాణ అంతటా మోదీ హవా కొనసాగింది. లేకుంటే ఇంతటి విజయం సాధ్యమయ్యేది కాదు... ఇతర పార్టీలు ఎన్నికల సందర్భంలో అనేక తప్పుడు ప్రచారాలు చేసినా,కుట్రలు చేసినా ప్రజలు పట్టించుకోలేదు. బండి సంజయ్ కరీంనగర్ బిడ్డగా, తమవాడిగా భావించి ఆదరించి ఓటేసినందుకు అందరికీ పాదాభివందనాలు. కరీంనగర్ ప్రజలకు రుణపడి ఉంటా. ఈ విజయం కరీంనగర్ ప్రజలకు, కార్యకర్తలకు, మోదీకి అంకితం. గత 3 నెలలుగా కార్యకర్తలు అన్నీ వదులకుని శ్రమించి నా గెలుపు కోసం పనిచేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నేను పోరాడిన తీరు, కరోనా టైంలో సేవ చేసిన తీరు. పాదయాత్రతోసహా ప్రజాహిత యాత్ర చేసిన తీరును గమనించి ఆదరించినందుకు సంతోషంగా ఉంది.

రాబోయే రోజుల్లోనూ అదే పంథాను కొనసాగిస్తూ ప్రజల పక్షాన ఉంటా. తెలంగాణ ప్రజలు బీజేపీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం. కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలుసహా హామీలన్నీ అమలు చేయించేందుకు ప్రధాన ప్రతిపక్షంగా ఉంటూ ప్రజల పక్షాన ముందుండి కొట్లాడతాం. కాంగ్రెస్ మెడలు వంచైనా సరే హామీలను అమలు చేయిస్తాం.. అందుకోసం ప్రజల పక్షాన ఉద్ధృత ఉద్యమాలు చేసేందుకు కూడా వెనుకాడబోమని ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు హామీ ఇస్తున్నాం. అట్లాగే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా....మీరు వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామన్నారు.. 6 నెలలు దాటింది. మరో 3 నెలలు టైమిస్తున్నాం.. ఇచ్చిన మాటకు కట్టుబడి 6 గ్యారంటీలతోసహా హామీలన్నీ అమలు చేసి తీరాలి. లేనిపక్షంలో ప్రజలందరినీ ఏకం చేస్తాం... తెగించి కొట్లాడతాం. కాంగ్రెస్ సంగతి చూస్తాం.

మా లక్ష్యం నెరవేరింది. బండి సంజయ్ కు ఓటేస్తే... ఆయన మోదీకి ఓటేస్తారని నమ్మకంతో గెలిపించారు. తద్వారా నరేంద్రమోదీ ముచ్చటగా మూడోసారి ప్రధాని కాబోతున్నరు. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం గతంకంటే ఎక్కువ నిధులు తీసుకొస్తా. మరింత అభివృద్ధి చేసేందుకు క్రుషి చేస్తా.

కరీంనగర్ లో ఒక వర్గం మళ్లీ ఒక్కటై నన్ను ఓడించేందుకు ప్రయత్నించింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు వాళ్ల ఓట్ల కోసం కక్కుర్తి పడ్డారు. కేసీఆర్ సైతం కరీంనగర్ కు వచ్చి ముస్లింలంతా ఒక్కటై బండి సంజయ్ ను ఓడించాలని పిలుపునిచ్చారు. చివరకు ఏమైంది? కేసీఆర్ అడ్రస్ గల్లంతు చేశారు. కేసీఆర్ రికార్డును బద్దలు కొట్టి అత్యధిక మెజారిటీ తనకు కట్టబెట్టి కరీంనగర్ ప్రజలు ఓటు బ్యాంకు దమ్మేందో చూపెట్టారు. దయచేసి ముస్లిం వర్గం ఆలోచించాలి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మిమ్ముల్ని ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయి. దయచేసి అన్ని వర్గాలను సమానంగా చూడాలన్నదే తన అభిమతం. నా వర్గాన్ని తక్కువ చేస్తే అంతు చూస్తాం... రాబోయే రోజుల్లో రాబోయేది మోదీ రాజ్యమే. రామరాజ్యమే.

రాజ్యాంగం మారుస్తారని, రిజర్వేషన్లు ఎత్తేస్తారని ఇండీ కూటమి దేశవ్యాప్తంగా విష ప్రచారం చేసి ప్రజలను భయభ్రాంతులను గురిచేసింది. ఇంటికో లక్ష రూపాయలు అకౌంట్లో వేస్తామంటూ సాధ్యంకాని హామీలు గుప్పించి ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేసింది వాళ్లకు దేశం ఎటుపోయినా సంబంధం లేదు... రాజకీయ లబ్ది కోసం ఎన్నడూ చేయనన్ని కుట్రలు చేశారు. ప్రజాస్వామ్యంపై విశ్వాసం లేదు. దక్షిణ భారతం, ఉత్తర భారతం అంటూ దేశాన్ని చీల్చేందుకు కూడా వెనుకాడలేదు.. వీటితో ప్రజలు అయోమయానికి గురయ్యారు. లేకుంటే ఎన్డీఏకు 4 వందల సీట్లు వచ్చేవి. అయినప్పటికీ తెలంగాణ ప్రజలు వాస్తవాలు గ్రహించి బీజేపీకి అత్యధిక సీట్లు కట్టబెట్టారు.




# బీజేపీ నూతన అధ్యాయాన్ని లిఖించింది

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

తెలంగాణ ప్రభ, హైదరాబాద్ : తెలంగాణలో 8 పార్లమెంట్ స్థానాల్లో బీజేపీ విజయం సాధించి నూతన అధ్యాయాన్ని లిఖించిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ లోక్‌సభ స్థానాన్ని మరోసారి బీజేపీ కైవసం చేసుకుంది. బీజేపీ అభ్యర్థి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గెలుపొందారు. మొత్తం 10,42,493 ఓట్లు పోలయ్యాయి. కిషన్‌రెడ్డికి 4,72,012 ఓట్లు వచ్చాయి. మొత్తం 49,944 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. రెండోసారి ఆశీర్వదించి గెలిపించిన ఓటర్లకు కిషన్‌రెడ్డి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ విజయం కోసం పనిచేసిన అందరికీ పేరు పేరున కృతజ్ఞతలు చెప్పారు. తప్పకుండా రానున్న రోజుల్లో రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని పేర్కొన్నారు. కేంద్ర సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రజాక్షేత్రంలో ప్రజల పక్షాన పోరాటాలు చేస్తామని కిషన్‌రెడ్డి ప్రకటించారు.



# బీజేపీ సంబురాలు

తెలంగాణ ప్రభ, (నర్సాపూర్) : నర్సాపూమెదక్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఎంపీగా గెలుపొందిన రఘునందన్‌రావు గెలుపొందారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు మండలాలలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు సంబురాలు జరుపుకున్నారు. బీజేపీకి ఓటు వేసినందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ శ్రేణులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మళ్లీ పుంజుకుని ప్రజల పక్షాన నిలబడతాం

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ ప్రభ, హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ ఫినిక్స్ పక్షిలాంటిదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి నిరాశ కలిగించేదే అయినప్పటికీ.. తిరిగి పుంజుకుని ఎప్పటిలాగే ప్రజల పక్షాన నిలబడతామన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ట్విట్టర్ (ఎక్స్) వేదికగా కేటీఆర్ స్పందించారు. టీఆర్ఎస్ పార్టీ స్థాపించినప్పటి నుంచి గడిచిన 24 ఎన్నికల్లో ఎన్నో ఉత్థానపతనాలు చూశామన్నారు. ఇందులో తెలంగాణ సాధననే తమకు అతిపెద్ద కీర్తి అని చెప్పారు. వరుసగా రెండు అసెంబ్లీ ఎన్నికల్లో తమకు తెలంగాణ ప్రజలు పట్టం కట్టారన్నారు. ఇప్పుడు 1/3 సీట్లతో ప్రతిపక్షంగా ఉన్నామన్నారు. అయితే లోక్‌సభ ఎన్నికల ఫలితాలు తమకు నిరాశ కలిగించాయన్నారు. అయినప్పటికీ తిరిగి పుంజుకుని ప్రజల పక్షాన నిలబడతామని కేటీఆర్ స్పష్టం చేశారు.




# రేపు కూరగాయల ఆర్తి దుకాణాలు బంద్

ప్రతి అమావాస్య మాదిరిగా ఈ నెల 6వ తేదీన అమావాస్య సందర్భంగా బతుకమ్మ ఘాటులో గల కూరగాయల ఆర్తి దుకాణాలు బంద్ ప్రకటించినట్లు కూరగాయల ఆర్తి దుకాణాదారుల సంఘం అధ్యక్షుడు ఆడెపు జగన్ వెల్లడించారు. కావున అమావాస్యకు ముందు రోజు 10గంటల వరకు మాత్రమే బీట్లు తెరిచి ఉండనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు, రైతులు, హోటల్స్ యాజమానులు, కూరగాయల చిరు వ్యాపారులు గమనించాలని కోరారు. ఈ అసౌకర్యానికి సహకరించగలరని జగన్ కోరారు.

- తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల)



# బీజేపీ విజయోత్సవాలు

తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) : కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా బండి సంజయ్ కుమార్ రెండవసారి భారీ మెజార్టీతో విజయం సాధించారు కేంద్రంలో నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో మూడవసారి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడబోతున్న సందర్భంగా సిరిసిల్ల గాంధీచౌక్ లో పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో విజయోత్సవాలు చేశారు. పటకాలు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్, అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు, జిల్లా అధికార ప్రతినిధి బర్కం నవీన్‌యాదవ్, పత్తిపాక సురేష్, కొండ నరేష్, ఎనగంటి నరేష్, గాజుల సదానందం, మోర శ్రీహరి, ఎర్రం విజయ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లల్లో మానసిక సమస్యలు

## డాక్టర్ కందేపి రాణీప్రసాద్



సమాజంలో శారీరక వ్యాధులకు ఇచ్చే ప్రాముఖ్యాన్ని మానసిక వ్యాధులకు ఇవ్వరు. మానసిక వ్యాధులంటే ఒక చిన్న చూపు. దాని బారిన పడిన వాళ్ళను తక్కువగా చూస్తారు. అందుకే తమకు మానసిక సమస్యలున్నా ఎవరితోనూ చెప్పుకోవడానికి ఇష్టపడరు. డాక్టరు దగ్గరకు వెళ్ళడానికి అయితే పూర్తిగా ఇష్టపడరు. శరీరం లాగే మనసు కూడా గాయపడుతుంది. దానికీ చికిత్స, ఓదార్పు అవసరం. దీన్ని గుర్తించినా కూడా, చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్ళలేరు. ఎవరు చూస్తారో, చూస్తే ఏమనుకుంటారో అనే భయాలు మనసులో నిండుకుని ఉంటాయి. మరి పెద్ద వాళ్ళ పరిస్థితే ఇలా ఉంటే పిల్లల పరిస్థివి ఏమిటి ? పిల్లల్లో వచ్చే మానసిక వ్యాధుల్ని చాలా వరకు గుర్తుపట్టటమే కష్టం. అటువంటప్పుడు దాని గురించి ఆలోచన ఎవరు చేస్తారు? ఈ మానసిక సమస్యల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలి. ఎక్కువగా సెమినార్లు, మీటింగ్ లు, చర్చా కార్యక్రమాలు జరగాలి. పిల్లల్లో ఎలాంటి మానసిక జబ్బులు వస్తాయో తెలుసుకుందాం!

భారతీయ పరిశోధనా సంస్థ చేసిన అధ్యయనం లో నాలుగు నుంచి 16 సంవత్సరాల మధ్య వయసు పిల్లలు దాదాపు 12% మంది మానసిక రుగ్మతలతో బాధ పడుతున్నారు ఇది కూడా ఆసుపత్రి కి వచ్చి రికార్డుల కెక్కిన కేసులు మాత్రమే. ఆసుపత్రులకు రాని కేసులు సమాజంలో ఎన్నో ఉంటాయి. పిల్లల్లోని మానసిక రుగ్మతలను గుర్తించడం చాలా కష్టం. దాన్నంతా కూడా వాళ్ళు చేసే అల్లరి లోని భాగమే అనుకుంటారు. చెప్పిన మాట వినని మొండి వాళ్ళుగా ముద్ర వేసుకుంటారు. స్కూల్లో కూడా వీరికి అల్లరి వాళ్ళని ముద్ర పడుతుంది ఇంట్లో తల్లిదండ్రుల దగ్గర, స్కూల్లొ టీచర్ల దగ్గర తన్నులు తింటుంటారు. పిల్లల్లోని మానసిక రుగ్మతల పట్ల తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలి.

అదేవిధంగా WHO నిర్వహించిన అధ్యయనంలో కౌమార దశలోని పిల్లలు 20% మంది మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నట్లుగా తేలింది. కౌమార దశలో బాలబాలికల్లో ఏర్పడే మార్పుల వల్ల అనేక అనారోగ్యాలు ఏర్పడతాయి. బాలికల్లో వచ్చే రుతుస్రావం వల్ల అనేక మార్పుల కారణంగా వచ్చే అసహనాల గురించి ఎవరూ వివరించని కారణంగా లోపల్లోపల మథనపడతారు. తల్లి దండ్రులకు కూడా ఎలా వివరించి చెప్పాలో తెలియదు. అమెరికా వంటి దేశాలలో పిల్లలకు ప్యూబర్టిలో వచ్చే మానసిక అసమానతల గురించి క్లాసురూముల్లోనే వివరిస్తారు. తమ శరీరంలో ఏర్పడే అనేక కొత్త, లక్షణాలకు బెదిరిపోకుండా తల్లిలో చర్చించగలుగుతారు. ఏడవాలనిపించడం, విసుగ్గా ఉండడం, ఏ పని చేయాలని పించకపోవడం, అర్థం కాకపోవడం వంటి అనేక సమస్యల పట్ల బాలికలకు అవగాహన కల్పించాలి. గురుకుల పాఠశాలల్లో మేము కొంత మంది బాలికలకు ఇటువంటి సమస్యల మీద అవగాహనా తరగతలను నిర్వహిస్తున్నాము. రుతుస్రావ సమయంలో పరిశుభ్రత గురించి కూడా వివరిస్తున్నాము. బాల్యంలో వచ్చే సమస్యలను గుర్తించనట్లైతే వయోజనులు అయ్యేసరికి టన్నుల కాది సమస్యల శాతం పెరుగుతుంది. చికిత్స చేయకుండా వదిలేసిన మానసిక రుగ్మతల వలన మద్యానికి బానిసలవడం, డ్రగ్స్ వినియోగం, స్వీయ విధ్వంసక ప్రవర్తన అంటే ఆత్మహత్యలు చేసుకోవడం వంటివి చేస్తుంటారు. ఆత్మహత్యల్లో ఎక్కువ శాతం మానసిక జబ్బులున్న వాళ్ళేనని పరిశోధనలో వెల్లడైంది మానసిక ఆరోగ్య పరిస్థితులను సకాలంలో గుర్తించి చికిత్స చేసినప్పుడు పూర్తిగా కోలుకోవచ్చు. లేదా కనీసం వారి శరీరంపై, మనస్సుపై నియంత్రణను కలిగిఉంటారు అందుకని మానసిక రోగుల్ని నిర్లక్ష్యం చేయరాదు

పిల్లలు మానసిక అనారోగ్యంతో బాధ పడుతున్నట్లుగా తల్లిదండ్రులు ఎలా గుర్తించాలనేది మొదటి సమస్య. దానికి గాను చైల్డ్ సైకియాట్రిస్ట్ లు కొన్ని లక్షణాలను, సంకేతాలను తెలియజేశారు. ఆకస్మికంగా మూడ్ మారిపోవటం అనేది జరుగుతుంది. అంటే నవ్వుతూ ఉండే వాళ్ళు సడన్ గా ఏడుపు మొదలు పెడతారు. వీటినే 'మూడ్ స్వింగ్స్' అంటారు. ఇంకా చదువులో ఎక్కువ చురుకుదనం చూపించలేరు. ఇంట్లో తల్లి దండ్రులు చదవకుండా ఆటలాడుతున్నారని భావిస్తారు. స్కూలు లోని టీచర్లు మొద్దులని ముద్రవేసి పట్టించు కోవడం మనేస్తారు ఏ విషయం పైనా ఏకాగ్రత పెట్టలేరు. తరచుగా మారిపోయే భావోద్వేగాలను కలిగి ఉటారు దీని వల్ల స్కూలు లోని స్నేహితులు, టీచర్ల వద్ద నుంచి ఫిర్యాదులు వస్తుంటాయి. నలుగరి తో కలివారిగా ఉండలేక ఒంటరిగా ఆడుకోవడానికి ఇష్టపడుతుంటారు. అంతేకాక బరువు తగ్గడం, బరువు పెరగడం వంటివి ఆకస్మికంగా కారణం లేకుండా జరుగుతూ ఉంటాయి. ఇటువంటి కారణాలను తల్లి దండ్రులు గమనించినప్పుడు డాక్టరు వద్దకు తీసుకెళ్ళాలి. మొదట గా పిల్లల డాక్టరును సంప్రదించినపుడు అవసరమైన చికిత్సను సూచిస్తారు లేదంటే చైల్డ్ సైకియాట్రిస్ట్ వద్దకు పంపి తగిన సలహా పొందేలా చూస్తారు.

పిల్లల్లో వచ్చే ఆందోళనలను గుర్తించాంలాంటే పెద్దవారికి ఓపిక చాలా అవసరం. మానసిక క్షోభను ఎక్కవ కాలం అనుభవిస్తే మధుమేహం, రక్తపోటు, ఆందోళన, నిరాశ వంటి అనేక వ్యాధులు వస్తాయి. సరిమైన బాల్యం గడపని వాళ్ళు నేరస్తులుగా మారే అవకాశాలు కూడా ఉన్నాయి. ఎలాంటి మానసిక మరియు భావోద్వేగ అవరోధాలు లేకుండా సంతోషంగా పెరిగే బాల్యమే ఆరోగ్యకరమైన బాల్యం అనబడుతుంది. ఇలాంటి సమస్యలు, అవరోధాలు రావడానికి వంశపారంపర్య కారకాలు, మానసిక కారకాలు, భావోద్వేగ కారకాలు కారణమవుతాయి. బాల్యంలో ఎందుకు వత్తిడికి గురవుతారో తెలుసుకోవాల్సిన అవసరమున్నది.

బాల్యంలో అనేక రకాల సమస్యలు ఉత్పన్నమవుతాయి. యాంగ్జైటీ, డిప్రెషన్, ఆటిజమ్, ఎడి హెచ్ డి, పిటి ఎస్ డి, బెహేవియర్ డిసార్డర్స్ వంటివి ప్రధానంగా కనిపిస్తాయి. తల్లి దండ్రుల నుంచి దూరంగా ఉన్నపుడు ఆందోళన కలుగుతుంది విపరీతవమైన భయం లేదా ఏదైనా చెడు జరుగుతుందేమోనన్న భయం వల్ల కూడా ఆందోళన మొదలవుతుంది. ఇదే యాంగ్జైటీ సాధారణంగా తల్లి దండ్రులను వదలి హాస్టళ్ళలో చేరే పిల్లలకు యాంగ్జైటీ ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నది. విచార కరమైన పరిస్థితులు ప్రతివారి జీవితం లోనూ ఉంటాయి. ఎక్కువ విచారాన్ని పొందినపుడు రోజువారీ కార్యక్రమాలపై ప్రభావం చూపి డిప్రెషన్ కు దారి తీస్తుంది. వినోద కార్యక్రమాలపై ఆసక్తి తగ్గిపోతుంది. మంచం మీద నుండి లేవడం కూడా కష్టం అనిపిస్తే అది ఖచ్చితంగా డిప్రెషన్ యే అయి ఉంటుంది గిల్టీ ఫీలింగ్ ను కలిగి ఉంటారు అతి నిద్ర స్వల్ప నిద్రను కలిగి ఉంటారు.

పిల్లల్లో అతి చురుకుదనం కలిగిన పిల్లల్లో ఎడి హెచ్ డి ఉంటుంది. చిన్నప్పుడే దీనిని నయం చేయకపోతే యుక్త వయసు దాకా ఉంటుంది. కుటుంబం మరియు స్నేహితుల వద్ద నుండి సరైన గుర్తింపు లేకపోవడం, ఆత్మ విశ్వాసానికి కోల్పోవడం జరుగుతుంది. ఒకచోట కూర్చోకుండా నిరంతరం కదలుతూ ఉంటారు. వీళ్ళను కాపాడటం, పెంచడం తల్లిదండ్రులకు కూడా కష్టంగా ఉంటుంది. పోస్ట్ ట్రామాటిక్ స్ట్రెస్ డిజార్టర్ అనే పి టి ఎస్ డి అనే రుగ్మత ఏదైనా అనుకోని సంఘటున తర్వాత జరిగే విషయంగా సూచిస్తారు ఆప్తులు, కుటుంబీకుల మరణం పిల్లల్ని ఈ రుగ్మతకు గురి చేయవచ్చు. పీడకలలు, నిద్ర సమస్యలతో బాధపడతారు. తీవ్రమైన విచారం, భయం ఆందోళనను కరిగి ఉంటారు. ఇవే కాకుండా బిహేవిరియరల్ డిజార్డర్స్ ను పిల్లలు కలిగి ఉంటారు. విపరితమైన కోపం వల్ల ప్రవర్తనా రాహిత్యం గా ఉంటారు తీవ్రమైన మానసిక సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలి. చాలా మంది పిల్లలు తమ భావాలను తల్లిదండ్రులతో పంచుకోలేకపోవచ్చు. తల్లి దండ్రులే వారిని గురించి అర్థం చేసుకోవాలి. తర్వాత వైద్యుల సహాయం తీసుకోవాలి. పిల్లల అభివృద్ధిపై ఒత్తిడి ప్రభావం తగ్గించేలా ప్రయత్నించాలి.

